

మంథని : అంబేద్కర్‌చౌరస్తాలో పాటలు పాడుతున్న కళాకారులు



కమాన్‌పూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు



రామగిరి : రామయ్యపల్లెలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ శారద, బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మంథని రూరల్: పుట్టపాకలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముత్తారం : ఖమ్మంపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, నవంబర్ 4: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి పనులను కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కళాకారుల బృందం డివిజన్ అధ్యక్షుడు ఏట రవి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా కళాకారులమంతా 20 రోజుల పాటు ప్రచారం చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్, పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలన్నా.. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి శ్రీను, కళాకారులు పాల్గొన్నారు.

మంథని రూరల్, అక్టోబర్ 4: గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమవుతుందని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలతశంకర్‌లాల్, ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ చిల్లపల్లి, సిరిపురం,ఆరెంద, గోపాల్‌పూర్, చిన్న ఓదాల, కాకర్లపల్లి, పుట్టపాకతో పాటు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. స్థానికంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే గొప్ప నాయకుడు పుట్ట మధూకర్ అని వివరించారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేసి మంథనిని అభివృద్ధి చేసుకుందాన్ని విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దండె ప్రసాద్, మాసిరెడ్డి శ్రీకళ, కెక్కర్ల సునీత, ఎడ్ల పద్మ బాపు, పద్మ, నాయకులు బాపు, సుధాకర్, అయిలి సత్యనారాయణ, రవి, మహేందర్, ఉపేందర్, పంచిక రమేష్‌లతో పాటు పలువురు ఉన్నారు.

**పుట్ట మధు గెలుపు ఖాయం**

కమాన్‌పూర్, నవంబర్ 4: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపు ఖాయమని బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు ఇనంగంటి రామారావు ధీమా వ్యక్తం చేశారు. కమాన్‌పూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. జూలపల్లి, పేరపల్లి, పెంచికల్ పేట్ గ్రామాల్లో ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సర్పంచ్‌లు బొల్లపెల్లి శంకర్ గౌడ్, కొండ వెంకటేశ్, ఉప సర్పంచ్‌లు పోలుదాసరి సాయి కుమార్, బొజ్జ రాజసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలుదాసరి వినోద్, నీల రాజయ్య, నాయకులు ఆకుల బాపు, వెంగళి రాజయ్య పాల్గొన్నారు

## చేరికల జోరు

మంథని, నవంబర్ 4: బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నది. మంథనిలోని రాజగృహలో మంథని మండలం అక్కెపల్లి గ్రామానికి చెందిన యువకులు, కాటారం మండలం దేవరాంపల్లికి చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, మహిళలు, ముత్తారం మండలం పారుపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ముత్యాల మల్లగౌడ్, పంతంగి మొండయ్య, అగె సంపత్, సకినాల లక్ష్మీనారాయణ, మేకల సంపత్, సురేశ్, 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, రామగిరి మండలం చందనాపూర్‌కు చెందిన వార్డు సభ్యులు ముస్త్యాల పుష్పలత సంతోష్, మహదేవపూర్ మండలం ఎన్కపల్లి, కిష్టరావుపేటకు చెందిన 100 మంది కాంగ్రెస్ నేతలు, బోయినిపేటకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ కష్టపడ్డవారికి పార్టీలో ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.



పార్టీలో చేరిన మహదేవపూర్ మండలం ఎన్కపల్లి, కిష్టారావుపేట గ్రామస్తులతో పుట్ట మధూకర్

**జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

ముత్తారం, నవంబర్ 4: మండలంలోని సీతంపల్లి, ఇప్పలపల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఓడేడ్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, కేశన్‌పల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనే కుమార్, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, మచ్చుపేటలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులిపాక నగేష్, ఉప్పు సుగుణ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు తాటి నగేశ్, నరెడ్ల రమేశ్, దినేష్, అలువోజు రవీందర్, గాజుల శ్రీనివాస్, ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సదానందం, మాజీ ఎంపీటీసీ బండారు సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఉప సర్పంచ్‌లు దేవునూరి భాను కుమార్, సతీష్, తాత బాలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామయ్యపల్లె, సెంటనరీకాలనీలో**

రామగిరి, నవంబర్ 4 : రామయ్యపల్లె, సెంటనరీకాలనీలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్, పన్నూర్ సర్పంచ్ అల్లం పద్మ, టీబీజీకేఎస్ ఆర్జీ – 3 ఉపాధ్యక్షుడు శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియామకం

కమాన్‌పూర్, నవంబర్ 4: బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా పెంచికల్‌పేట్‌కు చెందిన ఆకనపల్లి సుధాకర్ గౌడ్‌ను నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మండల ప్రజాప్రతినిధులు, నాయకు లకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

**పరామర్శ**

మంథని, నవంబర్ 4: మంథనిలోని పోస్టుమార్టం గది వద్ద మృతదేహాలకు బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ నివాళులర్పించారు. గాజుపల్లికి చెందిన రోడ్డ ఆదర్శ్, ఎక్లాస్‌పూర్‌కు చెందిన జెట్టి కనుకయ్య మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శిం చారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



కమాన్‌పూర్ : నియామక పత్రం అందజేస్తున్న పుట్ట మధూకర్

## యువకుడి అనుమానాస్పద మృతి

మంథని రూరల్, నవంబర్ 4: మండలంలోని గాజులపల్లికి చెందిన రొడ్డ ఆదర్శ్ పటేల్(22) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. రొడ్డ లింగయ్య పూర్ణిమ దంపతుల కుమారుడు ఆదర్శ్ పటేల్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం కారు కిరాయి వచ్చిందని కుటుంబ సభ్యులకు తెలిపి ఇంటి నుంచి వెళ్లాడు. తిరికి ఇంటికి రాకపోవడంతో తండ్రి లింగయ్య ఆదర్శ్‌కు ఫోన్ చేయగా 20నిమిషాల్లో వస్తానని చెప్పాడు. తెల్లవారు జామున 6.30 గంటలకు సర్పంచ్ కారెంగుల సుధాకర్ లింగయ్యకు ఫోన్ చేసి ఆదర్శ్ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులకు అక్కడి వెళ్లి చూసే సరికి చెట్టుకు షర్టుతో ఉరి వేసుకొని కనిపించాడు. ఆదర్శ్ ఉరి వేసుకొని చనిపోలేదని, ఎవరో కావాలనే చేశారని తల్లి దండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రామగిరి : బేగంపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏపీఎం స్వరూప

కమాన్‌పూర్, నవంబర్ 4: కమాన్‌పూర్, ముల్కలపల్లి, పేరపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శైలజా శాంతి, గ్రామైక్య సంఘాల బాధ్యులు శనివారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమాల్లో సీసీలు శ్రీనివాస్, ఎల్లమ్మ, పుల్ల మహేశ్వరి, సత్య, సుమలత పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్4 : రైతులు తాము పండించిన ధాన్యాన్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డీపీఎం రవి, ఐకేపీ ఏపీఎం స్వరూప కోరారు. శనివారం మండలంలోని బేగంపేట, నాగెపల్లి, రత్నాపూర్, కల్వాచర్ల, రాజాపూర్, ముస్త్యాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఐకేపీ సీసీలు శంకర్, బాపు, అనిత తదితరులు పాల్గొన్నారు.